


# అడల్ట్స్ ఓన్లీ!

# రివర్స్ గేర్

**-కె.బి.కృష్ణ**

గోదావరి జిల్లా అంటే కొబ్బరిచెట్లు,గోదావరి గట్లు, పంట కాలువలు, పచ్చని వరిచేలు, చల్లని సాయంత్రాలలో ఆకుపచ్చని కళ్ళజోడు పెట్టుకుని చూసినట్లుగా వుంటుంది. ఆలోచనల్లోనే మధురమైన కోనసీమ అందాలు, అంతేగాక గోదావరి జిల్లా అమ్మాయిలు ఎంత అందంగా వుంటారో చెప్పలేం. కాని 'బాపు' వేసే అమ్మాయిల బొమ్మ చూస్తే కోనసీమ అమ్మాయిలను చూడక్కర్లేదు.




అలాంటి గోదావరి జిల్లాలోని ఒక గ్రామంలో 'విలేజ్‌క్వీన్' రాధకి పెళ్ళయింది. అబ్బాయి తెలంగాణా నుండి దిగుమతి అయ్యాడు.

పెళ్ళికి నాలుగురోజులు ముందే పెళ్ళి వారి కన్నా ముందుగా, రాధ అందానికి స్వీటు వెతుక్కుంటూ చిన్నపిల్లాడు వచ్చినట్లు, మంత్రి పదవికోసం యమ్.ఎల్.ఏ. హైదరాబాదు పరుగెత్తినట్లు వచ్చేశాడు. అతని పేరు గోపాల్.

అనుకోకుండా పేరు కూడా చాలా బాగా కుదిరింది. రాధా గోపాల్ అనుకోవచ్చును. అలా అనుకునే వాళ్ళ పెళ్ళి చూపుల్లో మధురిమ, మనసుల్లో రిమరిమలు అయిపోవడం జరిగిపోయింది.

రాధ-

ప్రక్క ఊళ్ళో కాలేజీలో చదివేటప్పుడు కాలేజీ క్వీన్ మాత్రమే కాకుండా, ఆమెను పెద్ద పెద్ద నగరాల్లో జరిగే 'మిస్ ఇండియా' పోటీలకు పంపాలని కాలేజీలో విద్యార్థులంతా ఏకగ్రీవంగా నిర్ణయం చేశారు. యువకులు ఆ అమ్మాయి చుట్టూ, ఆమె అందాలను ఆస్వాదిస్తూ దీపం చుట్టూ పురుగుల్లాగ, ఆ దీపాన్ని అందుకోలేక రెక్కలు విరిగిపోయిన పురుగుల్లాగ, కొంతమంది యువకులు ఇంటర్ నాలుగో సంవత్సరం, బి.ఏ. ఐదో సంవత్సరం చదువుతూనే వున్నారు. రాధ చదువు పూర్తి అయింది కాని వాళ్ళ చదువులు అవలేదు.

రాధ ఎప్పుడైనా రాజమండ్రి షాపింగ్‌కి వెళ్తోందని తెలిస్తే, ఆ రోజు ఆ రూట్‌లో ఆర్‌టిసి బస్సు నిండా ఆ ఊరి యువకులే. రాధను జాగ్రత్తగా రాజమండ్రి తీసుకెళ్ళి మళ్ళీ సేఫ్‌గా తమ ఊళ్ళో దింపుతారు. రాధ బయలుదేరిన దగ్గర్నుంచి, తిరిగి తన ఊరు వచ్చేవరకూ రాధ ఏది తింటే అది ఆమె వెనక వున్నవాళ్ళు అందరూ తినాల్సిందే. రాధ మధ్యలో ఒక ఊళ్ళో బస్ ఆగితే, బస్ దిగి వెళ్ళి ఎండు గడ్డి పరక ఒకటి కొరికి పారేసింది. అంతే! అక్కడ వున్న గడ్డివాము ఖరాబు అయిపోయింది. ఇలాంటి మత్తెక్కించే రాధ రూపం-

రాధ అయిదున్నర అడుగుల ఎత్తులో, ముఖం చందమామలా బ్రైట్‌గా, గుండ్రంగా, ఆ చందమామ మీద మచ్చల్లా గుండ్రటి కళ్ళు కొరుక్కు తినాలనిపించే

ముక్కు, పెదాలు అంటించుకుని ఎంతసేపైనా సరే వదలకూడదనిపించే చెర్రీ పళ్ళ రంగులో పెదాలు, చిన్న గడ్డం, ఆ తరువాత వుంది అసలు మగాళ్ళ కళ్ళు అన్నీ పడేది అక్కడే. మగాళ్ళ కళ్ళు చిక్కుకుపోయేది అక్కడ. నిండుగా పరిపుష్టంగా వుండే ఆమె వక్షస్థలం ఇంకొంచెం కిందకు వెళ్తే పాలకోవాతో తయారు చేసినట్లుగా వుండే ఆమె పొట్ట. ఆ పొట్ట మధ్యలో కేకకి మధ్యలో డెకరేషన్‌కి అమర్చిన ఫ్రూట్‌లా నాభి. ఆ నాభికి ప్రక్కనే సన్నని ముడుత.

ఇక ఆమె జఘన భాగం మదనుడు భరతనాట్యం చేయడానికి సరిపడా విశాలంగా వుంటుంది. ఆమె జడనాట్యం చూసి, ఆమె కదలిక ఊహించుకుంటే నువ్వా నేనా అన్నట్లుగా పోట్లాడుకుంటున్నట్లుగా వుంటాయి అవి.

జర ఆగండి. మరి మన పెళ్ళికొడుకుని మర్చిపోయాం.

అసలు రచయితలు మగవాళ్ళకి గొప్ప అన్యాయం చేస్తున్నారు. కాని మనం అలా చెయ్యద్దు. గోపాల్ సినీహీరోలాగా ఆరడుగుల ఎత్తు వుంటాడు. చక్కని విగ్రహపుష్టి, గిరిజాల జుట్టు, 'కిల్ మీ' జీన్స్ ప్యాంట్ మీద, 'లవ్ మీ' బనీన్లు వేస్తుంటాడు. ఎప్పుడూ బుగ్గల వరకూ వ్యాపించిన మీసాలు. విశాలమైన ఛాతీ, ఆడపిల్ల హాయిగా ఆ ఛాతీమీద నిద్రపోవచ్చును. ఎఱ్ఱగా చాలా అందంగా వుంటాడు.

రాధ కన్నా కొంచెం తెల్లదనంలో తక్కువగా వున్న గోపాల్, కోనసీమలో కొబ్బరినీళ్ళు, అప్పుడే కాచిన నెయ్యితో తయారు చేసిన పూతరేకులు, మినపసున్నివుండలూ, అరిసెలూ లాంటివి యధాశక్తి తిని నిగనిగా తయారయాడు ఒక పదిరోజుల్లో.

పదహారు రోజుల పండగ అయ్యాక, పండుగలోపుగా ఆ కాస్త అయిందని పించి అమ్మాయిని పంపేస్తామన్నారు.

పెళ్ళిలో కనుపించడం మినహా, ఎప్పుడైనా చిలక్కొట్టుడు కొడదామంటే కనపడలేదు రాధ.

గోపాల్‌కి చాలా చిరాకుగా వుంది. విసుగొచ్చి రాజమండ్రి వెళ్ళి తిరిగి, సరిగ్గా ఆ టైముకు రావచ్చుననుకొని బట్టలు వేసుకుంటున్నప్పుడల్లా ''పళ్ళెంలో ఏదో ఒకటి పెట్టి తీసుకురావడం..ఒకటి నోట్లో పెట్టి ఇప్పుడే వస్తా''నని పరుగెత్తడం, తననూ ఒక్కసారి ఊపేసి వెళ్ళిపోవడం ఇదీ తంతు. ఒక రోజు జడ పట్టుకున్నాడు. అత్తిపత్తి ఆకులా అయిపోయింది.

''పెళ్ళి అయి పది రోజులైంది. మనకు ఇంకా ఎన్నాళ్ళు పస్తులు. రాజమండ్రి సినిమాకైనా వస్తావా?''

''అమ్మో భయం. అయినా ముహూర్తాలు కుదర్లేదు. రేపు పెట్టేసారుట ముహూర్తం.''

''హైదరాబాదులో ఇలా అన్నావనుకో నవ్వుతారు.''

''నాకు భయం బాబూ''

''నీకు ఈమాట తప్పితే తెలీదా?''

''రేపు రాత్రి చెప్తానుగా కబుర్లు-''

''రేపురాత్రి'' అంటూ, అసలు సంగతి అర్థం అయి సంతోషంతో మర్చిపోయి రాధ జడ వదిలేశాడు.

రాధ పరుగందుకుంది. వెనుక నుండి లయబద్ధంగా కదులుతున్న రాధ పరువాలలో చిక్కుకుపోయింది గోపాల్ చూపు.

''అయితే రేపు రాత్రి తనకు విందు''

పల్లెటూళ్ళలో పెళ్ళికొడుకు మణుగుడుపులకు వస్తే కార్యం వరకూ, బాగా తిండి పెట్టిగాని రంగంలోకి దింపరు. అవును కోడి పందెంలోలాగానే. అయితే దానికీ దీనికీ తేడా ఏమిటంటే, అందులో ఒక జీవం చచ్చిపోతుంది. ఇందులో రెండు శరీరాలు ఆనందంతో కొట్టుకుని, కొట్టుకుని, కరుచుకుని పడుకుంటాయి.

ఫిల్టర్ కింగ్ సిగరెట్ పొగ రింగు రింగులుగా వదులుతూ, గోపాల్ గదిలో కూర్చున్నాడు. మల్లె పందిరిలా వుంది మంచమంతా. కోనసీమలో మల్లెల కేం లోటు. మంచం దగ్గర పళ్ళెంలో లడ్డూలు, పూతరేకులు, కాజాలు, అరటిపళ్ళు, యాపిల్స్, ద్రాక్షపళ్ళు, గదినిండా స్ప్రే చేసిన సువాసన, గోపాల్‌ని మద మదోన్మత్తుణ్ణి చేస్తోంది.

అతని మనసు నిండా రాధ ముగ్ధమోహన సౌందర్య రూప విన్యాసాలు అలరిస్తున్నాయి. ఇన్ని రోజులు దొరక్కుండా తిరిగిన రాధను ఈరోజు బర్త్‌డే బేబీని చేసేస్తాను. అతని మనసు మధురూహల ఉయ్యాల ఊగుతోంది.

అతని హృదయపు తూగుటుయ్యాలల శబ్దంలో ఎండవేడిమిలో చిరుజల్లులా గజ్జెల శబ్దం వినపడింది-


విమల్ స్టార్‌వైట్ చీరలో వొదిగిపోయి, మిస్ ఇండియా, మిస్ వరల్డ్‌లను తలదన్నేట్లుగా, కాలిమువ్వల సవ్వడితో, గోపాల్ గుండెలమీద మెత్తని అడుగులు వేస్తూ వస్తోంది రాధ.

''లిల్లీ నడుస్తోంటే ఇలాగే వుండేది. అయితే లిల్లీని ఎంజాయ్ చేసేటప్పుడు దానికి చచ్చేసిగ్గు, ఎంతో లోటుగా వుండేది. చంపేసేది ఎప్పుడూ వంటి మీద బట్టలు వుండాలి. తనకేమో అస్సలు వుండకూడదు'' అనుకున్నాడు గోపాల్.

''హాయ్ రాధా రా''.అంటూ ఎదురు వెళ్ళి రాధ గుండ్రని భుజాలపై చేతులు వేశాడు.

''కిల కిలలు'' ఇంకా తలుపు గొళ్ళెం వెయ్యలేదు. ఆడవాళ్ళు అతని కంగారు చూసి నవ్వుకుంటున్నారు. వాళ్ళ వేపు సిగ్గుతో చూసి తలుపు వేశాడు. రాధ గోపాల్‌ని తమకంతో చూసింది.

''కృష్ణ ఇలాగే పొడుగ్గా వుండేవాడు. ఇతనిలో గుప్పెడు కండ లేదు. ఇంకేం మగాడు అనుకునేదాన్ని. నేనంటే పడి చచ్చేవాడు. అబ్బ అదేం వేగం, వళ్ళు హూనం అయిపోయేది హాయిగా వుండేది సన్నటి వాడైనా గట్టివాడనిపించేవాడు. అయితే ఇతను లావుగా




**A కార్టూన్**

**A జోక్స్**

**ఆ పని...!**

ఒక శాడిస్టు భర్త తన భార్య మీద కోపంతో అందరూ వినేలా ఇలా అరిచాడు.

''మన పెళ్ళికి ముందు నేను నీ పక్కలో ఎన్నోసార్లు పడుకుని, ఎన్నో రాత్రిళ్లు గడిపాను''

భార్య కు కోపం వచ్చింది. ''నువ్వే కాదు, మీ ఊళ్లోని కుర్రాళ్లంతా నాతో ఆపని చేశారు..''ఇంకాస్త గట్టిగా అరిచింది.

★★★

**చాక్లెట్లు**

ఓ పత్రికలో పాఠకుల సమస్యలు-సమాధానాల కోసంఉత్తరాలు డాక్టర్‌కి చదివి వినిపిస్తున్నాడు అసిస్టెంట్.

''పెద్దాపురం నుంచి ఒకామె ఈ లెటరు రాసారు. ఎవరైనా నా దగ్గరకు వచ్చి ఒక ఫైవ్ స్టార్ చాక్లెట్ చేతికిస్తే ఆ క్షణం నా శరీరాన్ని అతనికి అర్పించేస్తున్నాను, ఈ సమస్య తీరేదెలా? '' చదివాడు అసిస్టెంట్.

''మిగిలిన లెటర్స్ తర్వాత ...నేను కేంప్‌కెళ్లాలి. నీవు వెళ్లి అరడజను ఫైవ్‌స్టార్ చాక్లెట్లు అర్జంట్‌గా తీసుకురా'' చెప్పాడు డాక్టర్.

-గుత్తుల శ్రీనివాసరావు
(దొంతికుర్రు)

వున్నాడు. మరి ఎలా వుంటుందో? ఏది ఎలావున్నా భరించాలి తప్పదు'' అనుకొంటోంది రాధ.

రాధ సిగ్గుతో నడుస్తోంది.

గోపాల్ నెమ్మదిగా రాధ నడుం క్రింద నుండి కదిలే వంపు సొంపులపై చేయి వేశాడు. ''వాణి నడుస్తుంటే వెనక నుండి చూడాలంటే పిచ్చెక్కిపోయేది. ఎప్పుడూ దొడ్డిదారినేనా. ఇదేమిటి? అనేది. అంటే నీ గుండ్రటి అందాలు నన్ను తాకుతుంటే ఎంత హాయిగా వుంటుందో తెలుసా? అనేవాడు, అయినా ఈ షేపులు కూడా మరోలావున్నాయి. యడ్జస్ట్ అయిపోదాం'' అనుకున్నాడు గోపాల్.

''రాధా వెలుగంటే ఇష్టమా నీకు చీకటి అంటే ఇష్టమా.''

రాధ సిగ్గు మొగ్గయి ''అయినా చీకట్లో ఎవరుంటారు చెప్పండి. అయినా అమ్మో నాకు భయంగా వుంది. బయటకు వెళ్ళిపోతాను నన్నేం చెయ్యకండి.'' అంది భయంగా.

''దినేష్ ఇలానే అడిగేవాడు. సమాధానం చెప్పేలోపుగానే ట్యూబులైటు వెలుగులో తనని బేబీని చేసి ఆడుకొనేవాడు. అయినా ఇలా అడగాలేమిటి. డైరక్టుగా రంగంలోకి దిగిపోక'' అనుకుంటోంది రాధ.

''పిల్లా భయమైతే గదిలోకి వస్తారేమిటి ఎవరైనా. అయినా యాపిల్ ఎఱ్ఱగా నిగనిగలాడుతూందని, ముద్దుపెట్టుకుని, చేత్తో పట్టుకుని కూర్చున్నాననుకో, కడుపు నిండుతుందా? కసిగా కొరుక్కుని తింటేనే ఆకలి తీరుతుంది. మజాగా వుంటుంది. అందుకనీ, నువ్వు యాపిల్ పండు అనుకో'' అంటూ పయిట లాగేడు.

ఓహ్ ఏమి అందాలు?

''రాణీకి పైట లాగితే చూడ్డానికి వెయ్యి కళ్ళు కావాలనిపించేది. మగాడికి రెండు చేతులెందుకిచ్చాడు దేముడు. ఇంకో రెండు చేతులివ్వకూడదా అనిపించేది. కాని మిగతా అవయవ సొంపులు తక్కువ. ఈమె అయితే ఎందులోనూ వంక పెట్టడానికి వీలులేని స్త్రీత్వం. బ్రహ్మ సృష్టి అంతా సంపూర్ణంగా, ఎక్కడ ఏవి వుండాలో అలాగా సృష్టించాడు. బహుశః ఈమెను సృష్టించే టైములో మంచి మూడ్‌లో వుండి వుంటాడు'' అనుకుంటున్నాడు గోపాల్.

రాధ శరీరంలో అణువణువూ అతని చేతిలో నలుగుతూ, కరుగుతోంది.

నరేష్ ఇలాగే శరీరమంతా తడుముతుంటే చిరాకేసేది. ''ఛీ ఏమిటిది. తరువాత చల్లగా అయిపోతావు. వేడిలో ఏమిటీ పని'' అని కేకలేసేది. అప్పుడుగాని మదనగోపాలుడు అయ్యేవాడు, మదనుని కదనరంగంలోకి దూకేవాడు. ఇతనిలో ఆ వేడి కనుపించడం లేదు.'' అనుకుంటూంది రాధ.


గోపాల్, రాధ చెవిలో ఏదో గొణిగాడు.

''అమ్మో, నాకేదో భయంగా వుంది. ఇంతవరకూ ఆ సుఖం తెలియదు బాబూ.'' అంది గోముగా.

''మై గుడ్‌నెస్. అయితే తాను విలేజ్ బ్యూటీ బాటిల్ వోపెన్ చేస్తున్నాడన్నమాట'' అంటూ కదనరంగంలో దిగాడు.

గణ, గణ, ఘల్లు, ఘల్లు మని శబ్దం అవసాగింది. ఏమిటని బెదిరిపోయారిద్దరూ-

పందిరి పట్టె మంచానికి మల్లెపూలతోపాటుగా గంటలు, గజ్జెలు కట్టేరు పిల్లలు. మంచం మీద కూర్చోడం ఆలస్యం ఘల్లు, ఘల్లు, గణ, గణ శబ్దాలు మొదలు.




విలేజ్ సరసాలకి కోపం వచ్చింది గోపాల్‌కి.

మంచం మీద పరుపు తీసి క్రింద పడేసి దిండు క్రింద క్వార్టర్ బాటిల్ తీసి మూత తీయబోయాడు. ''ఛీ. ఇదేమిటి'' అంది రాధ.

''అన్నీ నీకు చెప్తాను లే. నువ్వు కూడా కొంచెం పుచ్చుకుంటే మజాగా వుంటుంది'' అన్నాడు గోపాల్.

''ఒకసారి మణిశంకర్, తానూ మందు త్రాగి ఆడుకున్నారు. నిజంగా చెప్పాలంటే అదే మజా'' అనుకుంటూంది రాధ.

''ఛీ ఇవంటే నాకు చిరాకు, అసలు సిగరెట్ కూడా నాకు పడదు'' అని ముడుచుకుని పడుకొంది రాధ.

గోపాల్ ఒక పెగ్గు లాగించి పల్లెటూరి ప్యూర్ వైన్ బాటిల్‌తో మధువు త్రాగసాగేడు. కౌగిలిలో రాధ నోట్లో కూడా ఒక పెగ్గు పోశాడు. అతనికి, ఆమెకి మత్తు ఎక్కింది బాగా. రాధ కూడా మందు మత్తు ఎక్కడంతో ఏదేదో మాట్లాడుతోంది.

''గోపాల్. మనం ఇప్పుడు స్వర్గలోకాలు చూశాం కాబట్టి నిజాలు అంటే పచ్చి నిజాలు కొన్ని ముచ్చటించుకుందాం. ఏమంటావ్.

గోపాల్ మైడియర్ గోపాల్. నాకు నువ్వే మొదటివాడి వనుకుంటున్నావా? అయ్ హేవ్ ఎంజాయ్‌డ్. మై లైఫ్ విత్ సో మెనీ డిఫరెంట్ బోయేస్. అయితే పిటీ ఏమిటంటే కృష్ణ, దినేష్, నరేష్, మణి ఇంకా ఎంతోమంది నాతో ఆడుకున్నారు.

**''రాణీకి పైట లాగితే చూడ్డానికి వెయ్యి కళ్ళు కావాలనిపించేది. మగాడికి రెండు చేతులెందుకిచ్చాడు దేముడు. ఇంకో రెండు చేతులివ్వకూడదా అనిపించేది. కాని మిగతా అవయవ సొంపులు తక్కువ. ఈమె అయితే ఎందులోనూ వంక పెట్టడానికి వీలులేని స్త్రీత్వం. బ్రహ్మ సృష్టి అంతా సంపూర్ణంగా, ఎక్కడ ఏవి వుండాలో అలాగా సృష్టించాడు. బహుశః ఈమెను సృష్టించే టైములో మంచి మూడ్‌లో వుండి వుంటాడు'' అనుకుంటున్నాడు గోపాల్.**

కాని, నీలాగా నా శరీరాన్ని ఇలా స్తుతి చేసినాళ్ళు లేరంటే నమ్ము గోపాల్. నన్ను మన్నించు. నిన్ను మోసం చేసి హైద్రాబాదు నుండి తీసుకు వచ్చారు మా వాళ్ళు-'' అని గొణుగుతూంది.

గోపాల్ మత్తు దిగింది. క్వార్టర్ బాటిల్లో వున్న మందు నీళ్ళు లేకుండా తాగేశాడు ఒకేసారి-

తను మందు, మగువలకు బానిస. ఇప్పటివరకు సెంచరీ చేశాడు. పల్లెటూరి పిల్ల అయితే బావుంటుందని ఇంతదూరం వచ్చాడు. తన చరిత్ర చూసి ఎవరూ పిల్లనివ్వలేదు. కాని ఇంతదూరంలో తనకు తగ్గ బొంత వుందని ఎవ్వడికి తెలుసు. అందుకే ''మేరేజస్ ఆర్ మేడిన్ హెవెన్'' అంటారు.

అయితేనేం- మగాడికి మాత్రం పతివ్రత లాంటి భార్య కావాలి. ఆ వీక్‌నెస్ మీద టెర్రరిస్ట్ బాంబ్ పడింది.

''నెవర్‌మైండ్ లెటజ్ ఎంజాయ్ వైన్'' అంటూ, తనకు వచ్చిన కట్న కానుకలు, ఇల్లు, పొలం, మారుతీకారు ఇవన్నీ గుర్తుకు వచ్చి ఆమెను అల్లుకుపోయాడు మరోసారి-

★